# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :192 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 01-10-2024 | పేజీలు:4 వెల: 2.00


## మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి..


మహారాష్ట్ర : మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ ఏడాది ఆఖరులో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహా ప్రతివ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇవాళ ప్రతిపక్ష మహా కూటమి నేతలు సమావేశమయ్యారు.ఈ సమావేశంలో కూటమి నేతలు సీట్ల పంపకంపై చర్చిస్తున్నట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనే విషయంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతున్నట్లు తెలిసింది. కూటమిలోని ప్రధాన పార్టీలైన ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ, నేషనలిస్ట్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే జమ్మూకశ్మీర్, హర్యానాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు




హైదరాబాద్,సెప్టెంబర్30: అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక పక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ పక్రియ నియామక పక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయ న్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పిం చడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరిం చారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశు ద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

## తహసీల్దార్ అడిగితే చార్మినార్,హైకోర్టును కూడా కూల్చేస్తారా..




హైదరాబాద్: హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. భవనాన్ని 48 గంటల్లో ఖాళీచేయాలని నోటీసు ఇచ్చి 40 గంటల్లో ఎలా కూల్చుతారని ప్రశ్నించింది. చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారని హెచ్చరించింది. అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు విచారణ చేపట్టింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. కాగా, కోర్టుకు హాజరైన అమీన్‌పూర్ తహసీల్దార్ కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. దీనిపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత కూల్చివేతలు ఎందుకని ప్రశ్నించారు. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముందన్నారు. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని స్పష్టం చేశారు. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. పైఅధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పనిచేయొద్దన్నారు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. చనిపోయే వ్యక్తిని కూడా చివరికోరిక అడుగుతారు కదా అని నిలదీశారు. పొలిటికల్ బాస్‌లను సంతృప్తి పరిచేందుకు పనిచేయొద్దన్నారు. ఆదివారం మీరు ఎందుకు పనిచేయాలని అధికారులను ప్రశ్నించారు. చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు.ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇండ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తున్నది. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.ప్రభుత్వ జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయని, మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కాదా అని ప్రశ్నించారు. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. అమీన్‌పూర్ కూల్చివేతలపై విచారణ 15కు వాయిదా వేశారు. అప్పటివరకు యథాతథస్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహిసీల్దార్‌కు ఆదేశించారు. కౌంటర్లు దాఖలు చేయాలన్నారు.

## బుల్డోజర్ చర్యపై అస్సాంకు సుప్రీంకోర్టు ధిక్కార నోటీసు జారీ

న్యూఢిల్లీ,కోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదన్న అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ 47 మంది నివాసితులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు అసోం ప్రభుత్వానికి ధిక్కార నోటీసు జారీ చేసింది.న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం మూడు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని రాష్ట్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది.

సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన ఆదేశాన్ని ఉల్లంఘించి అధికారులు తమ ఇళ్లను కూల్చివేశారని, అలాగే అసోం అడ్వకేట్ జనరల్ సెప్టెంబరు 20న గౌహతి హైకోర్టుకు తమ పిటిషన్లను పరిష్కరించే వరకు తమపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని హామీ ఇచ్చారని పిటిషనర్లు పేర్కొన్నారు.అస్సాంలోని కమ్రూప్ జిల్లాలోని కచుటోలి పత్తర్ గ్రామం, పరిసర ప్రాంతాల్లోని 47 గృహాలపై బుల్డోజర్ చర్య చుట్టూ ఈ కేసు తిరుగుతోంది. అసలు భూ యజమానులతో ఒప్పందాలు చేసుకుని దశాబ్దాలుగా అక్కడే నివసిస్తున్నామని పిటిషనర్లు వాదిస్తున్నారు. వారు గిరిజనుల భూమిని అక్రమ ఆక్రమణదారులుగా రాష్ట్ర ప్రభుత్వ వాదనను వ్యతిరేకించారు. వారు ఎటువంటి చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించలేదని, ఇప్పటికే ఉన్న ఒప్పందాల ప్రకారం వారి ఆక్రమణ చట్టబద్ధమైనదని వాదించారు.అధికారులు చట్టపరమైన ప్రోటోకాల్‌లను ఉల్లంఘించారని, ఆక్రమణదారులు ఖాళీ చేయడానికి ఒక నెల వ్యవధితో తొలగింపు నోటీసును జారీ చేయాల్సిన




అవసరం ఉందని పిటిషన్ ఆరోపించింది. అదనంగా నివాసితులకు న్యాయమైన విచారణ ఇవ్వకుండా, వారి ఇళ్లు, జీవనోపాధిని కోల్పోకుండా కూల్చివేతలు జరిగాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 21 ప్రకారం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని వాదించింది. సెప్టెంబరు 17న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్లు లేదా నీటి వనరులపై ఆక్రమణలకు సంబంధించిన కేసులు మినహా, ముందస్తు న్యాయపరమైన అనుమతి లేకుండా దేశవ్యాప్తంగా కూల్చివేతలను నిషేధించింది. అయినప్పటికీ, అస్సాం అధికారులు నోటీసు లేకుండానే పిటిషనర్ల ఇళ్లను కూల్చివేయడానికి గుర్తు పెట్టారని, ఇది ప్రస్తుత ధిక్కార పిటిషన్‌కు దారితీసింది.

## ముఖ్యమంత్రికి ఢిల్లీ విమానం ఎక్కడానికి, దిగడానికే సరిపోతుంది..



హైదరాబాద్,రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ విమానం ఎక్కడానికి, దిగడానికే ముఖ్యమంత్రికి సరిపోతుందని ఎద్దేవా చేశారు.పల్లెలేమో నిధుల్లేక నీరసంతో తల్లడిల్లిపోతున్నాయని.. ఫైనాన్స్ కమిషన్ ఫండ్స్ కూడా విడుదల చేయకుండా గ్రామాలను గబ్బు పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు. పంచాయతీల్లో పాలన గాడితప్పిందని అన్నారు. పారిశుద్ధ్యం పడకేసిందని, ప్రజలు రోగాల పాలవుతున్నారని విమర్శించారు. ట్రాక్టర్లకు డీజిల్ లేదని, కార్మికులకు వేతనాల్లేవని, 8 నెలలుగా అంతా అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. నిన్న ప్రగతి మల్లెలై విరిసిన పల్లెల్లకు.. నేడు పైసలు గతిలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ మేరకు పల్లె గల్లా.. ఖాళీ అనే శీర్షికతో ప్రముఖ వార్తా పత్రికలో ప్రచురితమైన వార్త క్లిప్‌ను కేటీఆర్ ట్విట్టర్‌లో పెట్టారు.మరోవైపు, కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆసరా పథకం అవ్వా తాతలకే కాదు చివరకు గ్రామ పనులకు కూడా ఆసరైతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా పోతుగల్‌లో 200 మంది పింఛన్ దారులు (వృద్ధులు) రూ.20 చొప్పున రూ.2 వేలు పోగేసి షాద్‌నగర్-చేవెళ్ల రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఆసరా పథకం అసరవుతున్నదని ఎక్స్ వేదికగా కేటీఆర్ అన్నారు. రోడ్లు వేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవా అని ప్రశ్నించారు.మాజీ సర్పంచుల సంగతి సరే చివరకు పంచాయతీ కార్యదర్శులు కూడా అప్పులపాలు కావల్సిందేనా రేవంత్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలను అభివృద్ధి చేయాలని కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టిందని గుర్తుచేశారు. అంతటి గొప్ప కార్యక్రమం పల్లె ప్రగతిని అటకెక్కించారా మహానుభావ అంటూ విమర్శించారు.ఆసరా పెన్షన్లు వృద్ధులకు సరైన సమయానికి అందక అల్లాడుతుంటే దాచుకున్న డబ్బుతో తప్పని పరిస్థితుల్లో రోడ్లు వేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్‌తో దాతలుగా సహాయం చేస్తే తప్ప రోడ్లు వేయలేని పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. ఎందుకు మీ పాలన, కొంచెం కూడా సిగ్గు అనిపిస్త లేదా అని విమర్శించారు. నమస్తే తెలంగాణ పత్రికలో ఆదివారం (సెప్టెంబర్ 29) ప్రచురితమైన వార్త క్లిపింగ్‌ను ట్వీట్ చేస్తూ.. ఈ చిత్రం చూసి తలకాయ ఎక్కడ పెట్టుకుంటావో ఆలోచించుకో అంటూ ఫైర్ అయ్యారు.

### పలు విద్యాసంస్థలకు బాంబు బెదిరింపులు..

తమిళనాడు:దేశంలో బాంబు బెదిరింపు మెయిళ్లు తరచూ అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాగా, తాజాగా తమిళనాడులోని పలు విద్యాసంస్థలకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని మదురై ప్రాంతంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం, జీవన స్కూల్, వేలఅమ్మాల్ విద్యాలయాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడంతో సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్ ఆయా పాఠశాలలకు చేరుకొని తనిఖీలు చేపట్టారు.

## కెసిఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు



హైదరాబాద్,సెప్టెంబర్30: కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని.. దీంతో ఎందరో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలను కనీసం పరామర్శించని బీఆర్ఎస్ నేతలు ఇవ్వాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ అదే విధానాన్ని అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. సోమవారంఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పంట నష్టపోతే ఆదుకునేందుకు ఫసల్ బీమాను కేంద్రం తీసుకువస్తే.. కేసీఆర్ ఎందుకు తెలంగాణలో అమలు చేయనివ్వ లేదని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత అపఖ్యాతి మూటగట్టుకుందో.. 10 నెలల్లో కాంగ్రెస్ అంత మూట గట్టుకుందని విమర్శించారు. కేసీఆర్.. ఫామ్ హౌస్‌ను జాతికి అంకితం చేస్తావా? ఏం చేస్తావో తెలియదని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేసీఆర్ అవినీతి లక్ష కోట్లను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కక్కిస్తామని హెచ్చరించారు. నాడు పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారని.. కానీ ఇప్పుడు సిట్టింగ్ జడ్జి దొరకలేదా? రిటైర్ అయిన జడ్జితో సిట్ వేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ మూసీ సుందరీకరణ పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. తెలంగాణలో రైతుల సమస్యలు తీర్చడం బీజేపీకే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ఒక 420 అనే విషయం అందరికీ తెలుసునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు.

## మల్లికార్జున్ ఖర్గేపై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ, ప్రధాని నరేంద్ర మోడీ అధికారం నుంచి దించే వరకు తాను చనిపోనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన ప్రకటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం తీవ్రంగా మండిపడ్డారు.ఆదివారం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో అస్వస్థతకు గురై తన ప్రసంగాన్ని కొనసాగించిన సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే వ్యాఖ్యలు ప్రధానమంత్రి పట్ల కాంగ్రెస్‌కు, ఆ పార్టీ నాయకులకు ఉన్న ద్వేషం ద్వేషం, భయాన్ని ప్రతిబింబిస్తున్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు. అవి పూర్తి విద్వేషపూరిత వ్యాఖ్యలు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ద్వేషంతో తన వ్యక్తిగత ఆరోగ్య విషయాలలోకి అనవసరంగా ప్రధాని మోడీని లాగారని అన్నారు. ఆదివారం జమ్మూ కాశ్మీర్‌లోని కథువా జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. సంఘటన జరిగిన కొద్దిసేపటికే, తాను చనిపోనని, ప్రధాని మోడీని గద్దె దించేవరకు చనిపోనని అన్నారు.ఖర్గే ఆరోగ్యంపై కేంద్ర మంత్రి అమిత్ షా స్పందించారు. "మల్లికార్జున ఖర్గే ఆరోగ్యం విషయంలో మోడీజ జీ, నేను ప్రార్థిస్తున్నాం. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని మనమందరం ప్రార్థించాలి. ఆయన ఇంకా చాలా



సంవత్సరాలు జీవించాలి. 2047 నాటి వికసిత్ భారత్‌ను చూడాలి." అని అమిత్ షా ఆకాంక్షించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. మరోవైపు అస్వస్థతకు గురైన మల్లికార్జున ఖర్గేకు ఆదివారం ప్రధాని మోడీ ఫోన్ చేసి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

# హైడ్రా దూకుడు..విపక్షాల విమర్శలు!

హైదరాబాద్,హైడ్రా దాడులతో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు లోలోపల ఆనందంగా ఉన్నాయి. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు గతంలో ఆక్రమణలపై కెసిఆర్ సిఎంగా ఉండగా మాట్లాడిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలు గా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది మొత్తం క్లియర్ చేయబోతున్నారు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. కూల్చివేతలకు ముహూర్తం ఖరారు చేసు కుంది. మూసీలో ఆక్రమణలపై మార్కింగ్ చేసేస్తున్నారు. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి ఉన్న పళంగా వారిని తరిమేయకుండా.. పేదకు ఇళు ఇస్తున్నారు. ఇప్పటికే నిర్మితమైన పదిహేను వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడు సోషల్ మీడియా లో కూల్చివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. అంతా నేరుగా రేవంత్ రెడ్డినే విమర్శిస్తున్నారు. ఆయనే మా ఇళ్లను కూలగొడు తున్నారని చెబుతున్నారు. మూసీ ఆక్రమణదారుల్లో కొంత మంది అలాగే చెబతున్నారు. ఇదే అదనుగా ఇక ప్రజలు తిరగబడటమే మిగిలిందన్నట్లు బీఆర్ఎస్ నేతల ప్రచారం ఉంటోంది. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు. తాను తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని లెక్క చేయకుండా పని చేసుకుంటూ పోతున్నారు. ఏదైనా పని ప్రారంభించి నప్పుడు సాఫీగా సాగిపోతే ఆ పనికి లేదా ఆ పని ద్వారా వచ్చే విజయానికి పెద్దగా గుర్తింపు ఉండదు. ఎంతో పోరాటం ద్వారా సాధించే విజయమే గుర్తుండిపోతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ ను తాను అనుకున్నట్లుగా తీర్చిదిద్దడానికి



మొదట్లో వ్యతిరేకత కనిపించినా.. తరవాత ప్రజలు అర్థం చేసుకుంటారని గట్టిగా నమ్ముతుతున్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. మళ్లీ ప్రజా తీర్పునకు వెళ్లే సరికి ఈ ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు ఆశీర్వదిస్తారని రేవంత్ రెడ్డి నమ్ముతున్నట్లుగా ఉంది. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేస్తోందని అంటోంది. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని చెబుతోంది. ఇది ద్వంద్వ నీతి కాక మరోటి కాదు. కేవలం రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. హైడ్రా ఇప్పటికీ నివాసం ఉన్న ప్రాంతాలను కూలగొట్టడం లేదని.. వారికి సమయం ఇస్తామని చెబుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతోంది. గత పదేళ్ల కాలంలో చెరువులు, ప్రభుత్వ భూములు విపరీతంగా కబ్జా అయ్యాయి. ఇటీవల కిష్టారెడ్డిపేటలో కూల్చివేసిన ఇళ్లు ఉన్నది ప్రభుత్వ భూమే. అలా వదిలేస్తే కబ్జా దారులకు వదిలేసినట్లవుతుంది. ఆ ధైర్యంతో వారు మరిన్ని కబ్జాలు చేస్తారు. ప్రభుత్వ భూములని తెలిసి కూడా చాలా మంది కొనుగోలు చేశారని ... మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే తమ జోలికి రారన్నది వారి ధైర్యమని అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మారడంతో మొత్తం సీన్ మారిపోయింది. మొన్నటి వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు అంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నా యం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. కానీ దీనిని రాజకీయంగ ఆరాజేయాలని బిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయి.

## 370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు

న్యూఢిల్లీ, భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్తాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్తాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ ప్రధాని షెహబాజ్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తి, ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో పాకిస్తాన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రపంచ వేదిక దురదృష్టవశాత్తూ అవాస్తవాలను వినాల్సి వచ్చింది. పాకిస్తాన్ ప్రధాని భారతదేశం గురించి ప్రస్తావించడంపై నేను మాట్లాడుతున్నాను. పాక్ సుదీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని పొరుగు దేశాలపై ఆయుధంగా ఉపయోగిస్తోందని అందరికీ తెలుసు. అలాంటి దేశం హింస గురించి మాట్లాడటం వంచనే అవుతుంది.ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే దేశం..ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతోంది. వాస్తవమేంటంటే.. ఆ దేశం మా భూభాగాన్ని కోరుకుంటోంది. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలకు అవాంతరం కలిగించేందుకు నిరంతరం ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోంది. మిలిటరీ సాయంతో నడుస్తూ, ఉగ్రవాదం విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన పాక్.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమా అని భవిక తీవ్రంగా స్పందించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో సాధారణ చర్చ సందర్భంగా ఊహించినట్లుగానే ప్రధాని షహబాజ్ షరీఫ్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటు ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం గమనార్హం. దాదాపు 20 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తమ దేశంలోని సమస్యలను వదిలేసిన షరీఫ్.. కేవలం కశ్మీర్ గురించే సుదీర్ఘంగా మాట్లాడారు. పాలస్తీనా ప్రజల మాదిరిగా నే జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛ, నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దును ప్రస్తావిస్తూ.. శాంతిస్థాపన కోసం 2019 ఆగస్టులో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా చేపట్టిన చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యపై శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరపాలన్నారు. ప్రపంచ వేదికలపై జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి భంగపాటుకు గురికావడం పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుమార్లు ఆయా ఫోరమ్‌లలో చర్చిస్తున్న అంశాలు, వాటి ప్రాముఖ్యతతో సంబంధం లేకుండా భారత్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న సందర్భాలు అనేకం. మరోవైపు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లు భారత్ లో అంతర్భాగమని, విడదీయరాని భాగమంటూ భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వస్తోంది. కశ్మీర్ సమస్యను లేవనెత్తడం, భారత్‌పై విషం చిమ్మడం మానుకొని తమ దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని భారత్ చెబుతున్నా పాకిస్తాన్ వైఖరిలో మార్పు కనబడటం లేదు.

## ఇంటెలిజెన్స్‌కు కీలక ఆదేశాలు..!

హైదరాబాద్,గోడలకు చెవులుంటాయి ఇది పెద్దలు చెప్పిన మాట.. మనం నాలుగు గోడల మధ్య మాట్లాడుకున్న మాటలు కూడా పూసగుచ్చినట్లు బజారుకు చేరితే ఏదో తేడా జరిగినట్లే ఇక తెలంగాణ సెక్రటేరియట్‌లో కూడా ఎవరికీ తెలియకూడదనుకున్న సీక్రెట్లు. ఉద్యోగ వర్గాల్లో షికారు చేస్తున్నాయట సెక్రటేరియట్‌లో చీమ చిటుక్కుమన్నా గులాబీదళానికి తెలిసిపోతుందట ప్రభుత్వంలో టాప్ సీక్రెట్ వ్యవహారాలు.. అంతఃపురం రహస్యాలు ఎలా లీకవుతున్నాయి? ఇప్పుడు ఈ విషయంపైనే ప్రభుత్వం సీరియస్‌గా ఫోకస్ చేసిందట

తెలంగాణ సెక్రటేరియట్‌లో లీకుల కలకలం..

తెలంగాణ సెక్రటేరియట్‌లో లీకులు కలవర పెడతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా%ొ%. సచివాలయ ంలో గులాబీదళం వేగులు చురుగ్గా పనిచేస్తున్నారని ప్రభుత్వ పెద్దల్లో అనుమా నం ఎక్కువవుతోందంటున్నారు. సర్కార్ సమాచారం మొత్తం సచివాలయం గోడ దాటుతుండటమే ప్రభుత్వ పెద్దల అనుమానాలకు కారణమంటున్నారు. గోడలకు చెవులు ఉన్నాయన్నట్లు నాలుగు గోడల మధ్య%ొ% మాట్లాడుకున్న సమచారం కాస్త గోడ దాటుతుండటమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వ సమాచారం లీక్ చేస్తున్నది ఎవరు?

అధికారంలోకి వచ్చిన కొత్తలో సర్కార్ సమాచారం లీకవడంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చారంటున్నారు. అధికారుల తీరు మార్చుకోవాలని లేకపోతవిషయం కాస్త సీరియస్‌గా ఉంటుందనిస్మూత్ అండ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు టాక్. అయినా%ొ%. వ్యవహారంలో మాత్రం నో ఛేంజ్ అంటున్నారు. ఎంత చెప్పినా%ొ% ఇన్ఫర్మేషన్ మాత్రం షరా మామూలుగానే%ొ% బీఆర్ఎస్ భవన్‌కు చేరిపోతుందని ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేటీఆర్ సైతం ప్రస్తావిస్తుండటంతో ప్రభుత్వ పెద్దలు కారాలు మిరియాలు నూరుతున్నట్లు చెబుతున్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఏం జరుగుతందో%ొ% ఏం జరగనుందో మాకు తెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ప్రభుత్వం అప్రమత్తం అయినట్లు టాక్ నడుస్తోంది. ప్రభుత్వ సమాచారం లీక్ చేస్తున్నది ఎవరంటూ ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు.

క్షణాల్లో గులాబీ పెద్దలకు తెలిసిపోతుందట..!

సచివాయలంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు ఉంటారు. సమీక్షలు, ప్రత్యేక సమీవేశాలు%ొ% వన్ టూ వన్ భేటీలు%ొ% ఇలా నిత్యం వివిధ శాఖల పరిపాలన గురించి మాట్లాడుకుంటుంటారు. అయితేమంత్రుల ఛాంబర్ల నుండి సీఎం రేవంత్ ఉండే 6%ష్ఠ% ఫ్లోర్ వరకు%ొ% ఏ ఛాంబర్‌లో%ొ% ఎవరు ఎవరితో మాట్లాడుకుంటున్నారు ఏ అంశంపై మాట్లాడుకుంటున్నారు అన్నది%ొ% క్షణాల్లో గులాబీ పెద్దలకు తెలిసిపోతుందట. ఈ మధ్య జరిగిన మంత్రివర్గం సమావేశంపైనా గులాబీ ముఖ్య నేత తన సన్నిహితుల దగ్గర ప్రస్తావించిన సంగతి సీఎం రేవంత్ రెడ్డి వరకు చేరిందటంటున్నారు. దీంతో సచివాలయంలో ఏం జరుగుతోంది అంటూ సీఎం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారని చెబుతున్నారు.

లీకుల వెనక ఉన్నది అధికారులా? నాయకులా?

ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడన్నట్లు సర్కార్‌లో ఉంటూ తిన్నింటి వాసాలను లెక్కపెడుతున్న ఆ కొందరి పని పట్టాలని సీఎం రేవంత్ రెడ్డి డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఈ లీకుల వెనక అధికారులు ఉన్నారా? లేక నాయకులు ఎవరైనా బీఆర్ఎస్ పెద్దలతో టచ్‌లో ఉంటూ ఇక్కడి విషయాలను అక్కడికి చేర్చుతున్నారా? అన్నది తేల్చాలని ఇంటిలిజెన్స్ అధికారులను సీఎం ఆదేశించారని సమాచారం%ొ%.. ఎవరు ఉన్నా%ొ%. సీఎం రేవంత్ రెడ్డి తీసుకోబోయే యాక్షన్ మాత్రం గట్టిగా ఉంటుందనే చర్చ జరుగుతోంది. దీంతో లీకు వీరులు కొద్ది రోజులుగా గప్‌చుప్ అయిపోయారంటున్నారు.

# కాశ్మీర్‌పై పాక్ ప్రేలాపనలు



న్యూఢిల్లీ,కాశ్మీర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉగ్రవాదులు విజృంభిస్తూ..భారత్‌ను అల్లకల్లోలం చేయాలన్న లక్ష్యంతో బరితెగించి కాల్పులకు తెగబడుతున్నారు. పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తున్నా..అక్కడి ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. భారత్‌నుంచి విడివడ్డ మనతాను ముక్క పాక్ కుయుక్తులు ఆగడం లేదు. ఉగ్రవాదుల కంపెనీని పెట్టి మనమీదకు ఎగదోస్తూనే ఉంది. ఇది చాలదన్నట్లుగా ఐక్యరాజ్య సమితి వేదికగా పాక్ ప్రధాని షెహబాజ్ కాశ్మీర్‌పై ప్రేలాపనలు దారుణంగా ఉన్నాయి. ఇలాంటి వారిని మన ప్రజాస్వామ్య వాదులు అంటే ఇండియా కూటమి పార్టీల సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ పునరుద్ధ రిస్తామని వీరంతా కంకణం కట్టుకున్నారు.వీరికి మద్దతుగా పాక్ ప్రధాని ప్రేలుతున్నారు.దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యింది. ప్రజలంతా జనజీవన స్రవంతిలో కిశారు. ఇప్పుడు అక్కడున్న సమస్యల్లా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం తప్ప మరోటి కాదు. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతు న్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం సాహసోపేత చర్యలకు పూనుకుంది. దీనిని సమర్థించాల్సిన రాకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయం కోసం కాశ్మీర్‌ను మళ్లీ భారత్ నుంచి వేరు చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారు. అదే 370 ఆర్టికల్ పునరుద్దరణ. ఈ దశలో పక్క దేశం పాక్ ప్రధాని కూడా వీరు కోరుకున్నట్లుగానే ఐక్యరాజ్యసమితిలో మాట్లాడారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం కారణంగా ఇంతకాలం కాశ్మీర్‌లో లక్షలాది మంది ప్రాణాలు అర్పించారు. ఈ క్రమంలో కాశ్మీర్ సమస్యలను సవాల్‌గా తీసుకుని, కాశ్మీర్‌ను జల్లెడ పట్టి ఉగ్రవాదుల ఏరివేతకు సంకల్పం తీసుకోవాలి. ఇజ్రాయిల్ తరహాలో కాశ్మీర్‌ను చక్కబెట్టుకోవాలి. శ్రీలంక తరహాలో సైనిక చర్యకు దిగాలి. ప్రపంచ దేశాలు, విపక్షాలు ఎవరు ఏమి చెప్పినా ఇక ఉపేక్షించడానికి ఇది సమయం కాదు. తక్షణమే ఉగ్రవాద నిర్మూలనమే లక్ష్యంగా కాశ్మీర్ ఆపరేషన్ జరగాలి. దేశాన్ని రక్తపాతంలోకి నెడుతున్నక ఉగ్ర మూకలను కత్తికో కండగా చీల్చి చెండాడాలి. భారత్ గడ్డపై ఉగ్రవాదం చేయలేమన్న భయం ఉగ్రవాదుల్లో, ప్రధానంగా పాక్‌లోనే కల్పించాలి. ఉగ్రమూక లను పెంచి పోషిస్తున్న పాక్‌కు మాటలు చెప్పడం మాని అవసరమైతే ఉగ్రమూకలపై దాడులకు తెగించాలి. ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయాలి. మరోమారు కాశ్మీర్‌లో అడుగు పెట్టలేమన్న రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఘాతుకాలను అరికట్టే క్రమంలో సైన్యం చేస్తున్న కృషి అభినందనీయం. వారు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు. క్రమంగా పరిస్థితి గాడిలో పడేలా చేస్తున్నారు. ఇంతకాలం ఇస్లామిక్ తీవ్రవాద ముసుగులో ఉగగ్రవాదులు హిందూ పండిట్లు లక్ష్యంగా కాల్చివేతలకు తెగబడుతూ వచ్చారు. అందుకే కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతను సీరియస్‌గా తీసుకోవాలి. అలాగే అక్కడి పండంట్లతో పాటు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ప్రేరేపిత్ ఉగ్రవాదులు మరింతగా పెట్రేగి పోతున్నారు. పాకిస్థాన్ కూడా ఉగ్రవాదులకు మద్దతు ఆపడం లేదు. శ్రీలంకలో తమిళ తీవ్ర వాదులను ఏరేసినట్లుగా అక్కడా ఏరి పారేయాలి. కాశ్మీర్ విషయంలో పాక్‌ను ఏకాకిని చేయడంతో పాటు అవసరమైతే ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై దాడులకు దిగాలి. ప్రధానంగా చొరబాట్లను అరికట్టడం, ఉగ్రవాద ప్రేరేపిత కార్యక్రమాలకు దూరంగా ఉండడం పాక్ చేయలేక పోతోంది. అందుకే ప్రపంచంలో దాని పరువు పోయింది. ద్వైపాక్షిక చర్చలు పట్టాలపైకి ఎక్కి, సామరస్య పూర్వక సంబంధాలు ఏర్పడాలన్న భావనను పాక్ అలవర్చుకోవడం లేదు. అంతేగాకుండా తమ ఉగ్రవాద కార్యకలాపాలను కప్పి పుచ్చుకోవడానికి ఐక్యరాజ్య సమితి వేదికగా అప్పుడప్పుడూ మాటలు పేలుతోంది. ఇరు దేశాల ప్రజల శాంతి కోరుకుంటున్నా అక్కడి పాలకులు, ఉగగ్రవాదులకు ఇస్తున్న ఊతం కారణంగా ఏళ్లుగా నరమేథం సాగుతోంది. పాకిస్తాన్‌లో రాజకీయాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా శాసించే సైన్యం, అక్కడి మత ఛాందసవాద శక్తులు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నంత కాలం కాశ్మీర్‌లో శాంతి నెలకొనదని గుర్తించాలి. గత అనుభవాల దృష్ట్యా సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం పాక్ ఎప్పుడూ ప్రయత్ని స్తూనే ఉంటుంది. భారత్‌తో సత్సంబంధాలు నెలకొనడం పాకిస్తాన్ సైన్యానికి కానీ, అక్కడి మత ఛాందస శక్తులకు కానీ ఎంత మాత్రమూ ఇష్టముండదు. సైన్యం, మతఛాందసవాద గ్రూపుల అభిమతానికి విరుద్ధంగా అక్కడి పాలకులు స్వతంత్రంగా వ్యవహరిస్తారా..అన్నది ప్రశ్నార్థకమే. కాశ్మీర్‌పై వేర్పాటువాద గ్రూపులకు సాయాన్ని నిలిపివేయడంలో పాక్ పాలకులు తీరు మారడం లేదు. అందువల్ల మనమే వ్యూహం మార్చాలి. కాశ్మీర్ ప్రజల్లో భరోసా కల్పించడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం ద్వారా ఏమీ సాధించలేమని గుర్తించాలి. కాశ్మీర్‌లో కల్లోలం సృష్టించేందుకు జిహాదిస్టు గ్రూపులు పాకిస్తాన్ భూ భాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో ను ఉపయోగించు కోకుండా భారత్ దాడులకు తెగించాలి. సరిహద్దుకిరువైపులా వున్న విచ్ఛిన్నకర గ్రూపు లను నిర్మూలించడంలో భారత్ ముందడుగు వేయాలి. పాకిస్థాన్ గడ్డపై బలం పెంచుకున్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద సంస్థ పై ఇక యుద్దం ప్రకటించాలి. ఎన్ని దాడులు చేసినా భారత్ ఏమి చేస్తుందిలే అన్న ఉగ్రవాదుల ధీమాకు గట్టి సమాధానం ఇవ్వాలి. కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఓ రకంగా మెహబూబా ముఫ్తీ, ఒమర్ కుటుంబాలకు తోడు ఇండియా కూటమి సభ్యులు తూట్లు పొడుస్తున్నారు. అక్కడ ఉగ్రవాదులను ఏరివేయాలన్న సంకల్పాన్ని దెబ్బతీస్తున్నారు. కాశ్మీర్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయను కేటాయించినా, అక్కడ యువత పాక్ ఉగ్రవాద ఉచ్చులో ఇరుక్కుంటూ భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటోంది. తొలిదశలో స్వాతంత్ర్యానంతరం నెహ్రూ అవలంబించిన విధానాల కారణంగా అక్కడ తీవ్రవాదం వేళ్లూనుకుంది. ఉగ్రమూకలు తిష్టవేసి హిందువు లను ఊచకోత కోశాయి. లక్షలాది కుటుంబాలను తన్ని తరిమేశాయి. అక్కడే ఉండాలనుకున్న వారిని బలవంతంగా మతం మార్చారు.

## తెలంగాణలో బతుకమ్మ సందడి

వరంగల్, తెలంగాణ పూల జాతరకు వేళైంది..తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ రానే వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. మహిళలు ఆడిపాడి ఆనందిస్తారు. ఊరూరా మహిళల సందడి కనువిందు చేయనుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. అలాగే చెరువుఉల జలకళను సంతరించుకున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు.

## తెలంగాణ భవన్‌లో జనతా గ్యారేజ్

హైదరాబాద్,అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు చెప్పుకోవాలని వచ్చిన ప్రజలను పట్టించుకోని బిఆర్ఎస్ ఇప్పుడు జనతా గ్యారేజ్ ప్రారంభించింది. సిఎంను కలవాల్సిన అవసరమేముందన్న పెద్దమనిషి ఇప్పుడు మేము ప్రజల సమస్యలు వింటామని ప్రకటించారు. వివిధ సమస్యలు చెప్పుకోవడానికి రండి అంటూ..తెలంగాణ భవన్ తలుపులు తెరిచారు. హైడ్రా చర్యలతో తల్లడిల్లుతున్న ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫీస్‌కు క్యూ కడుతున్నారు. శనివారం ఉదయం నుంచి ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది. ప్రజా సమస్యలు వినేందుకు మాజీ మంత్రులు, బీఆర్ఎస్‌లో కీలక నేతలంతా ఆఫీస్‌లోనే తిష్ట వేశారు. బాధితులు చెబుతున్న సమస్యలను వింటున్నారు. వాటిని నోట్ చేస్తున్నారు. అధికారంలో ఉండగా ఇలాంటి ప్రయత్నం చేసివుంటే ప్రజలు బాగు పడేవారు. వారు ఆశీర్వదించే వారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు జనం గుర్తుకు వచ్చారు. అధికారంలో ఉండగా అక్రమ కట్టడాలపై కెసిఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. అక్రమాలను తొలగించాల్సిందేనని అన్నారు. మీడియా సహకరించాలన్నారు. అధికారం పోవడంతో ఇప్పుడు వారి స్టాండ్ రివర్స్ అయ్యింది. హైడ్రా కూల్చివేతలపై కెటిఆర్ మండిపడ్డారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి ఇళ్లను కూల్చేస్తున్న ప్రభుత్వం పెద్దలను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలా హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వివిధ మార్గాల్లో వారంతా బీఆర్ఎస్‌కు ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. న్యాయ సహాయం కూడా చేస్తామని అన్నారు.సోషల్ మీడియా, ఫోన్, మెయిలస్‌తోపాటు నేరుగా వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పక్కా అనుమతులతోనే కట్టించుకున్న భవనాలను ఎలా కూలుస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. తెలంగాణ భవన్ గేట్లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వాళ్లు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని పిలుపునిచ్చారు. కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల పిలుపుతో హైడ్రా బాధితులంతా తెలంగాణ భవన్‌కు క్యూ కట్టారు. ఈ ఉదయం ఏడు గంటల నుంచే ప్రజలంతా అక్కడకు చేరుకున్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావు సహా ఇతర ముఖ్య నేతలంతా బాధితులతో మాట్లాడుతున్నారు. వారికి అండగా ఉంటామని చెబుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న కేటీఆర్ రావడం లేదని బాధితులకు నేతలు వివరిస్తున్నారు. తనకు ఫీవర్ ఉన్న విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పేరుతో నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా తమ ఇళ్లను కట్టడాలను కూల్చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మరోవైపు నుంచి ఆపరేషన్ మూసీ పేరుతో అధికారులు మార్కింగ్ చేస్తున్న విషయాన్ని నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు నుంచి హైడ్రా, మరోవైపు ఆపరేషన్ మూసితో తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన తమలో ఉందని చెప్పుకున్నారు. రాత్రి పూట నిద్ర పట్టడం లేదని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇప్పుడు కట్టిన ఇళ్లకు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని.. విద్యుత్ బిల్లులు కూడా అధికారులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. టాక్స్ కూడా కడుతున్నామని అన్నింటినీ తీసుకున్న తర్వాత అక్రమ కట్టడాలు ఎలా అవుతాయ న్నారు. బ్యాంకులు లోన్ కూడా ఇచ్చాయని వివరించారు. అధికారికంగా ఇన్న ఉన్నవాటిని అక్రమ కట్టడాలు అని ఎలా అంటారని ప్రశ్నిస్తున్నారు. ఇవే సమస్యలను వారు బిఆర్ఎస్ నేతల ముందు విన్నవిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వంలో ఉండగా వారికి ప్రజలు గుర్తుకు రాలేదు. ప్రతిపక్షంలోకి వచ్చాక గుర్తుకు వచ్చారు. ఇప్పుడయినా ప్రజల కోసం పనిచేసే పార్టీగా బిఆర్ఎస్ గుర్తింపు తెచ్చుకుంటే మంచిదే.

### నాకే అవమానం జరిగింది...ఎస్సీ,ఎస్టీలో లెక్కా ?

మెదక్,'నాకే అవమానం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు అవమానం జరగదా? 'అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. భూములు, అట్రాసిటీ కేసులపై మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల మెదక్ కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర్ రాజ నరసింహ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంపై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. సమీక్ష సమావేశంలో ఫ్లెక్సీలో కనీసం ఫొటో, స్టేజ్ పైన నేమ్ బోర్డు కూడా పెట్టలేదన్నారు. తాను ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ అయ్యాక జీఏడీకి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోటోకాల్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో జరిగే ప్రతి అధికారిక కార్యక్రమానికి ఆహ్వానిస్తు న్నారని చెప్పారు. మెదక్ జిల్లా కలెక్టర్, అధికారులు మాత్రం ప్రోటోకాల్ పాటించడం లేదని, అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని చెప్పారు. తనకు జరిగిన అగౌరవంపై తీవ్ర మనస్తాపానికి గురయ్యానన్నారు. ఇలాంటివి మళ్లీ జరగకుండా చూసుకోవాలని, మరోసారి ఇలా జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# లోకేష్ కి ఉప ముఖ్యమంత్రి పదవి ఎంత దూరం ?




విజయవాడ:పొరుగు రాష్ట్రం తమిళనాడులో డీఎంకే నుంచి ఉదయనిధి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఒక విధంగా ప్రమోషన్ కొట్టేశారు. ఆయన మంత్రి అయింది 2022 డిసెంబర్ ప్రాంతంలో అంటే గట్టిగా రెండేళ్ళు తిరగకుండానే డిప్యూటీ సీఎం పోస్టుని అందుకున్నారు అన్న మాట.డీఎంకే ఒక ప్రాంతీయ పార్టీ. సుదీర్ఘమైన చరిత్ర కలిగి ఉన్న డీఎంకే సౌతిండియాలో తెలుగుదేశం తదితర పార్టీలకు స్ఫూర్తిగా ఉంటూ వస్తోంది. ఇక డీఎంకే ద్రవిడ సిద్ధాంతాలతో ఏర్పాటు అయినపుడు వ్యవస్థీకృతంగా కనిపించినా కరుణానిధి నాయకత్వంలోకి వచ్చాక మెల్లగా కుటుంబ పార్టీగా మారిపోయింది. ఆయన వారసుడు స్టాలిన్ అయితే ఆయన వారసుడు ఉదయనిధి.ఇక ఇదే విధమైన పోలిక టీడీపీ విషయంలోనూ ఉంది అని అంటారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు టీడీపీ కుటుంబ పార్టీ కాదు, కానీ ఆ తరువాత నెమ్మదిగా ఆ రూపు సంతరించుకుంది. ఇపుడు టీడీపీని వారసత్వ పార్టీగానే చూస్తున్నారు. బాబు తరువాత వారసుడు లోకేష్ అని అంతా అనుకుంటున్నదే.లోకేష్ విషయానికి వస్తే రాజకీయంగానే కాదు, మంత్రి పదవులను నిర్వహించడంలోనూ ఉదయనిధి కంటే సీనియర్. 2017లోనే లోకేష్ మంత్రి అయి రెండేళ్ల పాటు పనిచేశారు. ఇపుడు మరోసారి మంత్రిగా ఉన్నారు. నిజానికి 2019లో టీడీపీ వరసగా మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే ఆ అయిదేళ్ల టెర్మ్ లో లోకేష్ సీఎం అయ్యేవారు అన్న మాట కూడా అప్పట్లో ప్రచారంలో ఉంది. అయితే 2024లో లోకేష్ మంత్రిగానే మళ్ళీ కనిపించారు. ఈ అయిదేళ్ళలో ఆయన సీఎం అవుతారు అంటే అది అంత జరిగే వ్యవహారం కాదు.కూటమి పార్టీలతో నడుస్తోంది. టీడీపీకి సొంతంగా బ్రహ్మాండమైన మెజారిటీ ఉన్నా జన్సేన బీజేపీలను దూరం చేసుకునే ఆలోచనలో అయితే బాబు లేరు. దాంతో లోకేష్ ని మంత్రిగానే కొనసాగిస్తున్నారు. మామూలుగా టీడీపీ సొంతంగా ప్రభుత్వం అయితే ఈపాటికి లోకేష్ ఉప ముఖ్యమంత్రి అయినా అయి ఉండేవారు.ఇపుడు ఒకే ఒక్క ఉప ముఖ్యమంత్రి పదవి ఉండాలన్న కండిషన్ మీదనే పవన్ ఆ పదవి స్వీకరించారు. దాంతో మరో ఉప ముఖ్యమంత్రి అన్న చాన్సే లేదు. మరి ఈ అయిదేళ్ళలో ఏమైనా రాజకీయ మార్పులు అనుకోని అవాంతరాలు ఎదురైతే అపుడు లోకేష్ గురించి ఆలోచించాలి. మొత్తానికి ఉప ముఖ్యమంత్రి పదవి ఉదయనిధికి రాగానే ఏపీలో కూడా లోకేష్ గురించి అందరూ చర్చించుకోవడం కనిపిస్తోంది.అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కాదు ఎకా ఎకీన ముఖ్యమంత్రే అవుతారు అని టీడీపీలో ఆయన అనుచరులు అంటున్నారు. ఏది ఏమైనా లోకేష్ కి టీడీపీలో మంచి భవిష్యత్తు ఉంది. అందులో ఎవరికీ అనుమానం లేదు. ఆయన ఇంతకంటే పెద్ద పదవులే అందుకుంటారు అని కూడా రాజకీయ విశ్లేషకుల మాట. ఆ రోజు ఎపుడూ అంటే వెయిట్ అండ్ సీ.

# హెచ్ బొల్లాకు ఘోరీ కట్టటం ఇజ్రాయెల్ కు సాధ్యమేనా?

న్యూఢిల్లీ,దెబ్బ కొట్టటం వరకు బాగానే ఉంటుంది. దెబ్బ తిన్నోడు ఊరుకోడు కదా? ఏదోలా దెబ్బ తీద్దామనే అనుకుంటాడు. ఇది సాదాసీదా వాళ్లు చేసే పని. అలాంటిది హెజ్ బొల్లా లాంటి కరడుకట్టిన సంస్థకు చెందిన చీఫ్ ను.. సీనియర్ కమాండర్లు హతమైన వేళ.. ఆ సంస్థకు సంబంధించిన రివేంజ్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు కొత్త టెన్షన్ గా మారింది. తమను చావుదెబ్బ తీసిన ఇజ్రాయెల్ సంగతి చూసేందుకు సదరు సంస్థ తహతహలాడుతోంది.మిగిలిన సంస్థలకు హెజ్ బొల్లాకు తేడా ఏమంటే.. వీరి వద్ద ప్రపంచంలోని పలు దేశాలకు లేని ఆయుధాలు వీరి వద్ద ఉన్నాయి. క్షిపణులు.. రాకెట్లు మాత్రమే కాదు సునిశిత శిక్షణ పొందిన వేలాది మంది ఫైటర్లు ఉన్నారు. తమ చీఫ్ ను హతమార్చిన వైనంపై హెజ్ బొల్లా తీవ్రంగా రగిలిపోతుంది. అంతకంతకూ బదులు తీర్చుకోవాలని తపిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇజ్రాయెల్ మీద స్వల్ప స్థాయిలో రాకెట్లను ప్రయోగిస్తున్నారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ స్పందించి.. ఎదురు దాడికి పాల్పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.అదే సమయంలో చావుదెబ్బ తీసిన హెజ్ బొల్లాను పూర్తిగా క్లియర్ చేయటం.. వారి అనవాళ్లు లేకుండా చేయటం అంత తేలికైన విషయం కాదు. నిజానికి ఇజ్రాయెల్ ఈ లక్ష్యాన్ని సాధించేందుకు పలు ప్రయత్నాలు చేసినా.. ఆశించినంత ఫలితం రాని పరిస్థితి. హెజ్ బొల్లా చేస్తున్న దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్ రెచ్చిపోతే ప్రపంచ శాంతిపై ప్రభావం చూపటం ఖాయమన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.హెజ్ బొల్లాను పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ గతంలో పలు ప్రయత్నాలు చేపట్టాయి. కానీ.. ఆశించినంత ఫలితం రాలేదు. 1978 నుంచి పలుమార్లు లెబనాన్ మీద దాడి చేసినా.. దిగ్బంధించినా పెద్ద ఫలితం రాలేదు. ఏడాదిగా హమాస్ మీద పోరు చేస్తున్నప్పటికి సానుకూల ఫలితం అంత తేలికైన విషయం కాదు. గెరిల్లా యుద్ధంతో విజయం అంత తేలికైనది కాదన్నది తెలిసిందే. హెజ్ బొల్లా.. హమాస్ .. హౌతీ తదితర గ్రూపులకు ఇరాన్ అండ ఎక్కువ. కానీ.. ఇజ్రాయెల్ మీద నేరుగా యుద్ధం చేసేందుకు ఇరాన్ సిద్దంగా లేదు.ఒకవేళ ఇరాన్ తో యుద్ధం ముదిరితే మాత్రం.. ఇజ్రాయెల్ అణ్వాయుధాల్ని బయటకు తీసే వీలుంది. అదే జరిగితే.. ఇరాన్ సైతం అణ్వాయుధాల తయారీకి దగ్గర్లో ఉందని చెబుతారు. ఈ రెండు



దేశాల మధ్య ఎవరు దూకుడుగా వ్యవహరించినా దానికి జరిగే నష్టం భారీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాలు కొంతకాలం సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. అయితే.. వైమానిక దాడులకు అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు హెజ్ బొల్లాకు చెందిన అత్యంత రహస్య యూనిట్ "బ్లాక్ యూనిట్ (షాడో యూనిట్, యూనిట్ 910)" రంగంలోకి దిగినట్లుగా చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదుల్ని ఈ యూనిట్ టార్గెట్ చేసుకోవచ్చన్న మాట బలంగా వినిపిస్తోంది. 32 ఏళ్ల క్రితం నాటి హెజ్ బల్లా నేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన వేళలో ఈ యూనిట్ ప్రతీకార దాడి చేసింది. హెజ్ బొల్లా వద్ద ఉన్న అత్యంత రహస్య.. ప్రమాదకర యూనిట్లలో దీన్ని ఒకటిగా పేర్కొంటారు.ఈ విభాగానికి హమియాఅలియాస్ అబు జాఫర్ నాయకత్వం వహిస్తారని చెబుతారు. ఇరాన్ కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్ కోర్ తో కలిసి పని చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దీనికి టెర్రర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉందని చెబుతారు. ఇటీవల కాలంలో అమెరికాలోని జేకేఎఫ్ ఎయిర్ పోర్టుపై దాడికి ప్లాన్ సిద్ధం చేసింది. చివరి నిమిషంలో దానిక ఆపరేటివ్ అలీ కొరానిని అరరెస్టు చేయటంతో అమెరికా.. ఇజ్రాయెల్ పై హెజ్ బొల్లా కుట్ర బయటకు వచ్చినట్లుగా చెబుతారు. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉండే ఇజ్రాయెలీలపై కత్తి కట్టినట్లుగా దాడులకు పాల్పడటం ద్వారా.. తమ ప్రతీకారాన్ని తీర్చుకునే వీలుందని చెబుతున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రిలీఫ్,సెయిల్‌లో విలీనమైతే.. భూముల మాటేంటి?

విశాఖ:విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రం నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయా? స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ లేనట్టేనా? కార్మికులు, రాజకీయ నేతల పోరాటానికి ఫలితం దక్కినట్టేనా? స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తుందా? అవుననే సంకేతాలు కేంద్రం నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని వెల్లడించింది.ముడి సరుకు కొరతతో విశాఖ స్టీల్‌ప్లాంట్ కష్టనష్టాలను ఎదుర్కొంటోంది. ఒకానొక దశలో ప్రైవేటు పరం చేయడానికి మోదీ సర్కార్ పావులు కదిపింది కూడా. కాకపోతే కార్మికులు, రాజకీయ నేతలు ఆందోళనలు, ఎన్నికలు రావడంతో ఆ విషయం సైలెంట్ అయ్యింది. స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో వారంలో రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు.ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం.. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసేందుకు కేంద్రం మంతనాలు చేస్తున్నట్లు అందులోని సారాంశం. ఒక విధంగా కార్మికులకు బిగ్ రిలీఫ్ అన్నమాట. ఒక మిలియన్ ఉక్కు ఉత్పత్తి చేయాలంటే సెయిల్‌కు దాదాపు ఐదు నుంచి ఏడేళ్ల వరకు పడుతుంది. అదే విశాఖ ఉక్కును విలీనం చేస్తే కేంద్రం నిర్ధేశించిన టార్గెట్‌కు చేరుకోవచ్చన్నది ప్రభుత్వం అంచనా.ఈ క్రమంలో సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ను విలీనం చేస్తే బాగుంటుందనేది చర్చ. ప్రస్తుతం సెయిల్ వద్ద 200 ఏళ్లకు సరిపడిన ముడి సరుకు సంబంధించిన గనులున్నాయి. విశాఖ స్టీల్‌ను విలీనం చేస్తే ముడి సరుకు కొరత తీరుతుందని ఉత్పత్తి కూడా పెరిగే అవకాశముందని లెక్కలు వేస్తోంది. వాటిని వినియోగించు




కుంటే ఉత్పత్తి పెరగడమే కాదు, వివిధ సంస్థల నుంచి తీసుకున్న వేల కోట్ల రూపాయలు అప్పులు తీర్చేసి లాభాల్లోకి రావచ్చన్నది అధికారులు మాట. ఒకవేళ సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం జరిగితే దానికి సంబంధించిన భూములను ఇచ్చేందుకు కేంద్రం సిద్ధమైనట్టు వార్తలొస్తున్నాయి. కంపెనీకి వివిధ బ్యాంకులు రుణాలు ఇచ్చాయి. ప్లాంటు భూములు విక్రయం అంశాన్ని పరిశీలిస్తోందట కేంద్రం.ాత్‌లో సెయిల్‌కు పెద్దగా మార్కెటింగ్ వ్యవస్థ లేదు. స్టీల్‌ప్లాంట్‌ను టేకోవర్ చేసుకుంటే..విశాఖ నుంచి వివిధ రాష్ట్రాలకు, విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేసేందుకు పోర్టులు సైతం ఇక్కడ ఉన్నాయి. ఇది సెయిల్‌కు కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు విశాఖ స్టీల్ అధికారులు. మొత్తానికి వచ్చే బడ్జెట్‌లోపు స్టీల్‌ప్లాంట్ అంశం ఓ కొలిక్కి రావచ్చని అంచనా వేస్తున్నారు

# పవన్ పై వ్యతిరేకత.. తమిళనాడులో రోజా బిజి బిజీ



అమరావతి,రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ఎప్పుడు, ఎవరు ఏ పార్టీలోకి వెళ్తారో తెలీదు. ట్రెండ్‌ను తనకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తారు కొందరు. ఈ విషయంలో కొందరు సక్సెస్ అవుతారు.. మరికొందరు ఫెయిల్ అవుతారు. ప్రస్తుతం మాజీ మంత్రి రోజా కూడా అలాంటి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.తాను వైసీపీని వదిలేదని లేదని 20 రోజుల కిందట కుండబద్దలు కొట్టింది మాజీ మంత్రి రోజా. తిరుమల లడ్డూ వివాదంతో వైసీపీ ఇమేజ్ డ్యామేజ్ అయ్యిందని గమనించింది మాజీ మంత్రి రోజా. వైసీపీ ఉంటే లైఫ్ ఉండదని భావించినట్టు ఉన్నారో ఏమోగానీ, ఈ మధ్య తమిళనాడులో దర్శనమిస్తున్నారు.అన్నట్లు.. శనివారం దేవాలయాలకు వెళ్లి పూజలు చేయాలని జగన్.. నేతలకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కానీ రోజా మాత్రం.. గతరాత్రి మధురై వెళ్లి మీనాక్షి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన రోజా, తిరుమల లడ్డూ వివాదాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు.తిరుమల లడ్డూ వ్యవహారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌– కార్తీ మధ్య చిన్నపాటి మాటల వాగ్వాదం జరిగింది. చివరకు కార్తీ, ఆయన అన్న సూర్య కూడా క్షమాపణలు చెప్పారు. ఈ విషయంలో తమిళ తంబీలు కార్తీకి మద్దతుగా నిలిచారు. తమిళనాడు ట్రెండ్‌ని గమనించిన రోజా, తిరుమల లడ్డూ వివాదాన్ని అక్కడా లేవనెత్తారు. తమిళనాడులో పవన్‌పై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకునే పనిలో పడినట్టు కనిపిస్తున్నారు.మరో రెండేళ్లలో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా హీరో విజయ్ పార్టీ పెట్టాడు. సరైన అభ్యర్థులను ఎంపిక చేసుకునే ప్రయత్నంలో పడ్డారాయన. తెలుగులో కంటే తమిళంలో రోజా ఎక్కువ సినిమాలు చేసింది. తమిళ బాష సమస్య ఉండదు.తప్పా.. రైటా అనేది పక్కనపెడితే ప్రత్యర్థులపై బాణాలు ఎక్కుపెట్టడంలో రోజాకు తిరుగులేదని కొందరు నేతలు చెబుతారు. లడ్డూ విషయాన్ని ప్రస్తావించి విజయ్ పార్టీ వైపు వెళ్లేందుకు రోజా వేసిన ఎత్తుగడగా జనసేన కార్యకర్తలు వర్ణిస్తున్నారు. పవన్ పేరు చెప్పి అక్కడ తమిళ తంబీలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని సోషల్ మీడియా వేదికగా దుయ్యబడుతున్నారు.

# టెర్రర్‌కే .. టెర్రర్! టార్గెట్ చేస్తే శాల్తీ లేవాల్సిందే



సెంట్రల్ డెస్క్:ఇజ్రాయెల్‌తో గేమ్స్ ఆడే యత్నం చేసే ఎవ్వరైనా సరే.. మొసాద్ నుంచి తప్పించుకోలేరు. బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ జేమ్స్ బాండ్–007 అందరికీ తెలుసు. కానీ, ఇజ్రాయెట్ సీక్రెట్ స్పై మొసాద్ గురించి తక్కువ మందికే తెలుసు. మిడిల్ ఈస్ట్‌లో తీవ్రవాద గ్రూపులకు, పాశ్చాత్య దేశాల్లో ఇజ్రాయెల్ కోవర్టులకు మొసాద్ పేరు వింటేనే ముచ్చెమటలు పట్టేస్తాయి.అవును, ప్రపంచంలోనే అత్యంత పవర్ ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీగా మొసాద్ పేరుగాంచింది. ఇజ్రాయిల్ పొలిటికల్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా 1947లో ఏర్పడిన ఈ స్పై ఏజెన్సీ.. ఇప్పుడు ఇజ్రాయెల్ చేసే యుద్ధాల్లో కీలక పాత్ర పోషిస్తోంది.

పేజర్లు, వాకీటాకీల పేల్చి వేత

.సెప్టెంబర్ 17న లెబనాన్‌లోని హిజ్బుల్లా తీవ్రవాదులు వాడుతున్న పేజర్లు వేల సంఖ్యలో పేలిపోయాయి. హిజ్బుల్లా టెక్స్ట్ మెసేజ్‌ల కోసం వాడే ఈ పేజర్లు లెబనాన్ వ్యాప్తంగా ఏకకాలంలోనే పేలిపోయాయి. బీరుట్‌లో ఈ పేలుళ్ల తీవ్రత ఎక్కువగా ఉంది. లెబనాన్ వ్యాప్తంగా వేల సంఖ్యలో పేజర్లు పేలిపోవడం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ పేలుళ్లలో చిన్నారులతో సహా 12 మంది చనిపోయారు. దాదాపు మూడు వేల మందికి పైగా గాయపడ్డారు.ఇది ఎలా జరిగిందో అర్థం చేసుకొని, తేరుకునే లోపే, లెబనాన్ బీరుట్‌తో పాటు దక్షిణ లెబనాన్‌లో భారీ సంఖ్యలో వాకీ–టాకీలు కూడా పేలడం మొదలయ్యింది.హఠాత్తుగా ప్రారంభమై.. సెప్టెంబర్ 18న జరిగిన వాకీ–టాకీ పేలుళ్లలో 20 మంది చనిపోగా, దాదాపు 500 మందికి పైగా గాయపడ్డారు.ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ గ్రూపు హిజ్బుల్లాపై హఠాత్తుగా ప్రారంభమైన ఈ సీక్రెట్ దాడులు అంతే సాధారణంగా ముగిశాయి. ఎవరు చేశారు. ఎందుకు చేశారన్నది అందరికీ తెలిసిన విషయమూ అయినా.. దీనికి పూర్తిస్థాయిలో ఆధారాలు లేవు. అయితే, ఈ దాడికి సంబంధించి అందరి చూపులు మాత్రం ఇజ్రాయెల్ పైకే మళ్లాయి.ఎందుకంటే, ఆ దేశం వాడే సీక్రెట్ హైటెక్ టెక్నాలజీ అలాంటిది. అంతకుమించి, ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సామర్థ్యం మరో లెవల్‌లో ఉంటుంది. అందులోనూ, మొసాద్ అంటేనే ఇలాంటి ఆపరేషన్లకు పెట్టింది పేరు.అమెరికా సీఐఏ కూడా మొసాద్‌ను చూసి నేర్చుకోవాలనే విధంగా ఆ ఏజెన్సీ కామ్‌గా పని కానిచ్చేస్తుంది.1996 గాజాలో.. ది ఇంజినీర్ ఆపరేషన్..ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మొసాద్‌కు ఇలాంటి పనుల్లో ఆరితేరింది. 1996లో గాజాలో "ది ఇంజనీర్" అనే పేరుతో ఫేమస్ అయిన, హమాస్ మాస్టర్ బాంబ్ మేకర్, యాహ్యా అయ్యాష్‌ను హతమార్చడానికి సరిగ్గా ఇలాంటి వ్యూహాన్నే మొసాద్ అమలు చేసింది.రహస్యంగా పేలుడు పదార్థాలతో అమర్చిన మొబైల్ ఫోన్‌ను ఈ ఆపరేషన్‌లో ఉపయోగించారు. అలాగే, 1972లోనూ మొసాద్ సీక్రెట్ టీమ్ ఇదే తరహాలో పాలస్తీనా లిబరేషన్ కార్యకర్త మహమూద్ హంషారీని హత్య చేశారు. మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో 11 మంది ఇజ్రాయెల్ అథ్లెట్లను చంపినందుకు ప్రతీకారం తీర్చుకోవడంలో భాగంగా, పారిస్‌లోని తన అపార్ట్‌మెంట్‌లో హంషారీ ఉపయోగించిన ఫోన్‌కు మొసాద్ స్పైలు రిగ్గింగ్ చేశారు. హంషారీ ఫోన్ లేపగానే రిమోట్‌తో ఫోన్‌లో దాచి ఉంచిన పేలుడు పదార్థాలను పేల్చేశారుతొలి రిమోట్ ఆపరేషన్ వ్రాత్ ఆఫ్ గాడ్, బేనెట్ అని దీనికి పేరు. ఇక, అదే ఏడాది, పాలస్తీనా లిబరేషన్ ప్రతినిథి, బస్సమ్ అబు షరీఫ్‌ను బీరూట్‌లో పుస్తకంలో అమర్చిన బాంబ్‌తో మొసాద్ పేల్చేసింది. మొసాద్ పనితనానికి ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు ఉన్నాయి.హమాస్ అగ్ర కమాండర్ ఇంట్లోనే..అంచనాలకందని వ్యూహాలను అమలు చేసి, విదేశాల్లోని ప్రత్యర్థులను మట్టుబెట్టడంలో మొసాద్ ఆరితేరింది. లెబనాన్ పేజర్ దాడులకు ముందు, కొద్ది నెలల కిందటే పాలస్తీనా సాయుధ మిలిటెంట్ సంస్థ హమాస్ అగ్ర కమాండర్ ఇస్మాయిల్ హనియే, ఇరాన్ పర్యటనలో ఉండగా.. ఆయన ఉండే ఇంట్లో బాంబు పేల్చి హతమార్చిందీ మొసాద్ ఏజెన్సీనే.ఈ చర్య తర్వాతే ఇరాన్, హిజ్బుల్లాకూ.. ఇజ్రాయెల్‌కు మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. అది, లెబనాన్‌లో పేజర్లు పేలడానికి, తర్వాత ఇజ్రాయెల్ క్షిపణి దాడులు చేయడానికి కారణం అయ్యింది.టాప్ మోస్ట్ స్పై ఏజెన్సీగా మొసాద్..సుమారు మూడు బిలియన్ డాలర్ల వార్షిక బడ్జెట్‌తో, ఏడు వేల మంది సిబ్బందితో అమెరికన్ సీఐఏ తర్వాత పాశ్చాత్య ప్రపంచంలో రెండో అతిపెద్ద గూఢచర్య సంస్థ మొసాద్. అందుకే, ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన వారిలో మొసాద్ చీఫ్ ఒకరిగా ఉంటారు.ప్రస్తుతం, మొసాద్ డైరెక్టర్‌గా 'డాడీ' అనే నిక్ నేమ్ ఉన్న డేవిడ్ బర్నియా ఉన్నారు. జూన్ 2021లో యోస్సీ కోహెన్ నుండి డాడీ బాధ్యతలు స్వీకరించారు. ఇక, మొసాద్ స్పై మాస్టర్లలో మొత్తం 13 మంది పురుషులు కాగా, ఇటీవలి కాలంలో ఏజెన్సీలో కొత్త ఒరవడి వచ్చింది. మొసాద్‌కు వెబ్‌సైట్ ఉంది. మొసాద్ రిక్రూటింగ్‌లో సాయం చేయడానికి ఫేస్‌బుక్ పేజీని కూడా నిర్వహిస్తుంది.

# నాగబాబు కేంద్ర మంత్రి అవడం ఖాయం ?

విజయవాడ:మెగా బ్రదర్ నాగబాబు రాజకీయ పంట పండుతోంది. ఆయన రాజకీయ జీవితం సరికొత్త మలుపు తిరగనుంది అని అంటున్నారు. అనకాపల్లి నుంచి లోక్ సభకు పోటీ చేయకుండా త్యాగం చేసిన నాగబాబుకు ఇపుడు అదృష్టం మెయిన్ డోర్ కొట్టి మరీ లోపలికి వస్తోంది అని అంటున్నారు.లేకపోతే వైసీపీ నుంచి ఆర్ క్రిష్ణయ్య అనూహ్యంగా రాజీనామా చేయడం, ఆ విధంగా మూడవ ఎంపీ సీటు ఖాళీ కావడం అంతా ఒక లక్ అనే అంటున్నారు. ఆర్ క్రిష్ణయ్య తన నాలుగేళ్ల రాజ్యసభ పదవీ కాలాన్ని అలా వదిలేసుకున్నారు.దీంతో పెద్దల సభలో నాలుగేళ్ల పదవీ కాలం అంటే అది బంగారు పళ్లెంలోతో పాటు దక్కే చాన్స్ అని అంటున్నారు. అంతకు ముందు ఇద్దరు రాజ్యసభ వైసీపీ ఎంపీలు రాజీనామా చేస్తే ఆ రెండు ఎంపీ సీట్లలో టీడీపీ వారినే ఏంపిక చేయాలని ఆ పార్టీ అధినాయకత్వం నిర్ణయించినట్లుగా ప్రచారం సాగింది.అయితే ఇపుడు కొత్తగా మూడవ ఎంపీ సీటు ఖాళీ అయింది. దాంతో ఈ సీటు జనసేనకు ఇస్తారని కూడా అంతా అంటున్నారు. నాగబాబుకే ఆ సీటు కన్ ఫర్మ్ అని కూడా చెబుతున్నారు. నాగబాబుని రాజ్యసభకు ఎంపిక చేయడం ఖాయమని మిగిలిన రెండు ఎంపీ సీట్లలో తమ పార్టీ వారిని చంద్రబాబు పెద్దల సభకు పంపిస్తారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే కేంద్ర మంత్రి వర్గం ఏర్పాటు సందర్భంగా టీడీపీకి రెండు మంత్రి పదవులు దక్కాయి. అప్పట్లోనే జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తారని ప్రచారం సాగింది. కానీ జనసేన ప్రాతినిధ్యం లేకుండానే కేంద్ర కేబినెట్ ఏర్పాటు అయింది.దాంతో జనసేనకు ఎప్పటికైనా ఆ మంత్రి పదవి రిజర్వు అయి ఉంటుందని అంటున్నారు. దాంతో నాగబాబు పెద్దల సభకు ఎన్నిక అయితే ఆయనకు కచ్చితంగా కేంద్ర మంత్రి పదవి దక్కుతుందని లెక్క వేస్తున్నారు. అయితే కొంత కాలం పాటు ఆయన ఆగాల్సి ఉంటుందని అంటున్నారు. కేంద్ర మంత్రి వర్గ విస్తరణ సమయంలో నాగబాబుకు ఈ గోల్డెన్ చాన్స్ దక్కుతుందని చెబుతున్నారు.అదే కనుక జరిగితే మెగా కుటుంబంలో ఒక అరుదైన రికార్డు పొలిటికల్ గా సాధించినట్లు అవుతుంది అని అంటున్నారు. మెగా స్టార్ రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ కేంద్ర మంత్రి గా పంచేశారు. ఇపుడు అదే కుటుంబం నుంచి పవన్ కళ్యాణ్ ఏపీలో కూటమి ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రిగా ఉంటున్నారు.ఇక నాగబాబు కూడా కేంద్ర మంత్రి అయితే ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములూ మంత్రులు అయిన రికార్డు వారికే సొంతం అని అంటున్నారు. సినీ రంగంలో ఎన్నో రికార్డులను




సృష్టించి వేరు ఎవరికీ అవి అందని విధంగా జెండా ఎగరేసిన మెగా ఫ్యామిలీ ఇపుడు పొలిటికల్ గా సక్సెస్ రూట్లో సాగుతోంది అని అంటున్నారు.ఇదిలా ఉంటే ఇక్కడ మరో బిగ్ ట్విస్ట్ ఉందని అంటున్నారు. మూడు ఎంపీ సీట్లలో తనకూ వాటా ఒకటి ఇవ్వాలని కేంద్ర బీజేపీ నాయకత్వం కోరుతుందని అంటున్నారు. మరి బీజేపీకి ఏ విధంగా నచ్చ చెబుతారో చూడాల్సి ఉంది. బీజేపీకి తరువాత విడతలో ఇస్తామని చెప్పి ఈ మూడు ఎంపీ సీట్లలో టీడీపీ జనసేన తమ వారిని పంపుకోవచ్చు అని అంటున్నారు. సో రాజ్యసభ ఎంపీల ఎన్నికకు నోటిఫికేషన్ రావాలి కానీ నాగబాబు మొదట ఎంపీ అవుతారని తరువాత కేంద్ర మంత్రి అవుతారని అంటున్నారు. చూడాల్సిందే.

## డబుల్ ఇళ్ల కోసం సొతంగా రెండెకరలు ఇచ్చా

జనగామ,డబుల్ బెడ్ రూం ఇళ్లకోసం ప్రభుత్వ స్థలం లేకపోతే పాలకుర్తి నియోజకవర్గంలో రెండెకరాలు నాస్వంత ఖర్చులతో భూమి కొనుగోలు చేసి కట్టించానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆయన జనగామలో మీడియాతో మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్లు లేని గ్రామాలు చాలా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ఇండ్లు కట్టించింది నేనే అని ఆయన వ్యాఖ్యానించారు. పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికేట్ ఇచ్చిన కూడా కాంగ్రెస్ వాళ్ల పేదలను ఇండ్లలో నుండి అన్యాయంగా బయటికి పంపిస్తున్నారని, వారికి అధికారికంగా ఇల్లు ఇవ్వడం జరిగింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com